


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 20 జనవరి 2025 | 11 పేజీలు


# ఆహార భద్రత.. అయోమయం





## - లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు....

2లో

సూర్య పెగడపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆహార భద్రత కార్డుల ఎంపిక లబ్ధిదారులను అయోమయంలో పడవేసిందని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత పదేళ్ల నుండి ఆహార భద్రత కార్డులు అప్పటి ప్రభుత్వం ఇవ్వకపోగా, రేవంత్ సర్కార్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేస్తుందన్న ధీమాతో లబ్ధిదారులుండగా, ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో పంచాయితీ కార్యాలయాలు, అధికారుల వద్ద తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. పదేళ్ల నుండి పలు సంక్షేమ పథకాలు నోచుకోలేదని, ఈ ప్రభుత్వమైనా రేషన్ కార్డు జారీ చేస్తే పలు పథకాలకు అర్హులమవుతామని లబ్ధిదారులు అనుకుంటూ ఉండగా, పదేళ్లుగా ఎన్నో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ తమ పేర్లు లేకపోవడం, కొత్తగా దరఖాస్తు చేసుకున్న పేర్లు ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో ఉండడం తో పలువురి అధికారులను లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ఏ విధంగా చేశారని నిలదీస్తున్నారు.

# అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య సిరిసిల్ల టౌన్





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు,రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆదివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్డు లేని వారు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని,కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేస్తారని వివరించారు. ఈ అంశాలపై ఎలాంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందజేస్తామని,దరఖాస్తు చేసుకోని వారు ఉంటే అర్జీలు ఇవ్వాలని అధికారులు సర్వే చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వివరించారు. ఇది కూడా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని,అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలని ఆయా శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అందుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో వ్యవసాయ యోగ్యం కాని భూములను రెవెన్యూ (మిగతా 2లో)



## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో

# ప్రమాదపుటంచున ఐపీ సేవలు

- పెచ్చులూడుతున్న ఆసుపత్రి భవనం పైకప్పు
- ఆందోళనలో రోగులు



సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మొదటి అంతస్థులో పైకప్పు పెచ్చులూడి ప్రమాధకరంగా మారింది. ఈ ఆసుపత్రిలో నిత్యం సుమారు 300 మంది ఔట్ పెషెంట్లు చికిత్స కోసం వస్తుంటారు. అందులో సుమారు 20 మంది వరకు ప్రతి రోజు వివిధ రకాల రోగాలకు చికిత్స పొందటం కోసం ఆసుపత్రిలో ఇన్ పెషెంట్లుగా చేరుతుంటారు. ఆసుపత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఓపి సేవలతో పాటు ఎమర్జెన్సీ కేర్, మేల్, ఫిమేల్ వార్డ్, ఏఆర్టి సెంటర్, డయాలసిస్ సెంటర్, ఉండగా మొదటి అంతస్తులో ఆర్థో, సర్జికల్ వార్డు, పాలియేటివ్ కేర్ సెంటర్లు ఉన్నాయి. అయితే ఆసుపత్రి భవనం సంవత్సరాల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో మొదటి అంతస్తులో పై కప్పు చాలా చోట్ల పెచ్చులూడి ప్రమాధకరంగా మారింది. సర్జికల్, ఆర్థో వార్డులు ఇక్కడే ఉండటంతో రోగులు చికిత్స పొందుతున్న సమయంలో పైకప్పు పెచ్చులూడి చికిత్స పొందుతున్న రోగులపై పడితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల ఆసుపత్రి భవనం తడిసి పైకప్పు కూలిపోతే ఊహించడానికి సాధ్యం కాని నష్టం సంభవిస్తుందని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భవనం పైకప్పు పెచ్చులూడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు



# ఆహార భద్రత.... అయోమయం

**సూర్య పెగడపల్లి**

**(మొదటి పేజి తరువాయి)**

ఒకే రేషన్ కార్డులో చాలా కుటుంబాల అన్నదమ్ములందరూ ఒకే రేషన్ కార్డులో ఉండటం, పెళ్లయిన కొత్త జంటలకు ప్రత్యేక ఆహార భద్రత కార్డు లేకపోవడం తో ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రుణమాఫీ, పింఛన్, విద్యార్థుల స్కాలర్షిప్లు, పలు సంక్షేమ పథకాలు తమకు వస్తాయని ఆశపడ్డ నిరాశ ఎదురయిందని, ఈ ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారును గుర్తించి కార్డులు జారీ చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### దీనిపై తాహసిల్దార్ వివరణ కోరగా..



ప్రభుత్వం అందజేసిన జాబితా ప్రకారమే సర్వే చేస్తున్నామని, ప్రజా పాలన సర్వేలో భాగం గానే ఎంపిక జరిగిందని, ఆహార భద్రత కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని జాబితాలో పేర్లు లేని వారు నమోదు చేసుకొని కార్డు పొందాలన్నారు.

**- బి రవీందర్ నాయక్**

**పెగడపల్లి తహసిల్దార్**

### రేషన్ కార్డు వస్తుందన్న ఆశతో ఉన్నా.



రేషన్ కార్డు కోసం చాలా సార్లు దరఖాస్తు చేసుకున్నాం అయినప్పటికీ ఫలితం లేదు జాబితాలో నా పేరు లేదు మళ్ళీ దరఖాస్తు చేసుకోమన్నారు ఇప్పుడైనా రేషన్ కార్డు వస్తుందన్న ఆశతో ఉన్నా.

**-నాగరాజు దివ్య, బతిక పల్లి దరఖాస్తు రాలు**

## అపూర్వం..... అద్వితీయం.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్.**



చదువుకున్న నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆ విద్యార్థులు... తమ అనుభవాలను... గత స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సభ అపూర్వం... అద్వితీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980-82 సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థిని, విద్యార్థులు తమ గురువుల తో కలిసి నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళ˜నం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ... సరిగ్గా 43 సంవత్సరాల క్రితం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో చదువుకున్న తాము క్రమశిక్షణకు మారు పేరుగా నిబద్ధతతో కష్టపడి అధ్యాపకులు చెప్పిన దానిని పాటించి ప్రస్తుతం జూనియర్ కళాశాల లో అత్యధికంగా ఉద్యోగాలు పొందిన బ్యాచిగా తమ బ్యాచ్ ఉండడం గర్వకారణం అన్నారు. తల్లిదండ్రుల, గురువుల కలలను నిజం చేస్తూ తాము ఉన్నత చదువులు చదివామని అలాగే ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయిలో నిలిచామని అది ఉపాధ్యాయులకు తల్లిదండ్రు లకు గర్వకారణంగా మేము భావిస్తున్నామని అన్నారు. మాలో ఒకరు ఏసీపీగా, వైద్యులుగా, ఒకరు రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తగా, ఉపాధ్యాయులుగా, వ్యవసాయదారులుగా, ఇతర ఉద్యోగాలు చేస్తూ మంచి పౌరులుగా ఉన్నామని, మా పిల్లలను సైతం ఉన్నత మార్గాన పైనించే విధంగా చేయడం తమ ఉపాధ్యాయుల గొప్పతనం అని అన్నారు. ఈ సందర్భంగా తమ వ్యక్తిగత జీవిత పయనాల గురించి పలువురు వివరించి వారికి వివిధ సందర్భాల్లో సహాయం చేసిన వ్యక్తులను గుర్తు చేసుకున్నారు. 43 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకొని అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమానికి పూనుకున్న వారి కృషి గొప్పదని కొనియాడారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపల్ సి వీరయ్య మాట్లాడుతూ... అప్పటికి ఇప్పటికి తమ వద్ద చదువుకున్న పిల్లలు గొప్పవారుగా మారాలనేదే మా లక్ష్యంగా ఉండేది అన్నారు. మురళీధర్ రావు మాట్లాడుతూ... కాలేజీ పిల్లలైనా క్రమశిక్షణతో ఉండి చదువుకున్నారని అందువల్లనే ఈ బ్యాచ్ లో ఎక్కువమంది ఉద్యోగాలు పొందారని అన్నారు. అప్పటి కాలేజీ సంగతులు ఉపాధ్యాయులతో తాము మెదిలిన సంఘటనలు ప్రవర్తించిన తీరులు గుర్తు చేసుకున్నారు. తమకు బోధించిన అధ్యాపకులను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు సి.వీరయ్య, మల్లా రెడ్డి, మురదర్ రావు, అత్మారాం, పాపయ్య, జవహర్ , అనుమాండ్ల ప్రసాద్ రెడ్డి, గోలి శ్రీనివాస్, చంద్రగిరి మల్లేశం,సంజీవరెడ్డి,బెదరకోట జనా ర్ధన్, అకినపల్లి శ్రీనివాస్, డాక్టర్ పోలు శ్రీనివాస్,కొత్త నాగిరెడ్డి, విడపు రాజు, చంద్రగిరి మల్లేశం, సాయన్న, లింగ మూర్తి, డేవిడ్ రాజు, రవీందర్, పరాం కుశం కరుణశ్రీ, ఖైరునిసా బేగం, సరోజ, రేఖ,భారతి,రేవతి, చందా సుకన్య, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

### కలుసుకోవడం ఆనందదాయకం

**- పరాంకుశం కరుణశ్రీ**



చదువుకున్న 43 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకోవడం, నాటి విషయాలను స్మరించు కోవడం ఆనందదాయకమని తెలుగు ఉపాధ్యాయిని పరాంకుశం కరుణ శ్రీ అన్నారు.

### నాటి పునాదితోనే నేటి ముందడుగు.

**- గోలి శ్రీనివాస్**



నాలుగు దశాబ్దాల క్రితం ఉపా ధ్యాయులు వేసిన పునాదితోనే నేటి ముందడుగు అని వ్యాపారవేత్త గోలి శ్రీనివాస్ అన్నారు.

### క్రమశిక్షణ మా ఎదుగుదలకు నాంది

**-సరోజ**



చదువుకున్నప్పటినుంచి ఉపాధ్యా యులు నేర్పిన క్రమశిక్షణ మా ఎదుగుదలకు నాంది అని ఉపాధ్యాయురాలు సరోజా అన్నారు.

## రాములోరి సన్నిధిలో నూతన వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె అన్నారు. ఇల్లందకుంట మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాసవి క్లబ్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్, కోశాధికారిగా కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉందా కేదారి మాట్లాడుతూ ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని అన్నారు. అదేవిధంగా మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకుంటామని వాసవి క్లబ్ తో పాటు వాసవి వనితా క్లబ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే మరో వాసవి క్లబ్ ఏర్పాటు చేసి మండలంలో విస్తృత సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేసి గుర్తించాలని మిగతా శాఖ అధికారుల నుంచి సమాచారం తీసుకుని భూములను పక్కాగా గుర్తించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహసీల్దార్లు వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలను పరిశీలన చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల ందరికీ అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి,సీపీఓ శ్రీనివాసాచారి,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,ఎస్ డీసీ రాధాభాయ్,జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి,ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో సిపిఎం బైక్ ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ బస్ డిపో క్రాస్ వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 25 తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. కార్మికుల కొరకు నిలబడే పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. సభలను విజయవంతం చేయడానికి భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పుల శంకర్, సహాయ కార్యదర్శి కదిరే రమేష్, దాట్ల రత్నాకర్, రాచపల్లి శంకర్, లింగయ్య, మాట్ల చిరంజీవి, రవి, మహేష్, వెంకటేష్, తిరుపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘుపాల్ రెడ్డికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనా ఎక్కటి రఘుపాల్ రెడ్డి ని ఆదివారం మామిడాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల జగదీశ్వర్ రెడ్డి, మంతిని నారాయణ, గుడిపాటి గణేష్ రెడ్డి, శీలం తిరుపతి రెడ్డి, దరిపల్లి సారయ్య, బండి రాజయ్య, పురంశెట్టి తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంచుతాయి

**సూర్య, హుజురాబాద్**



క్రీడలు మనిషి మనుగడకు అవసరమని, అవి నాయకత్వ లక్షణాలను పెంచుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కు క్రీడలు నిర్వహించారు. ప్రతిరోజు మైదానంలో వాకింగ్ చేసే వాకర్ లందరికి రన్నింగ్, వాకింగ్, షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్ మొదలైన క్రీడల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి పెంచడమే కాకుండా శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలు వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా ఆడవచ్చు అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, తోట రాజేంద్ర ప్రసాద్, చింత శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ముక్తి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు రమేష్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, పి.ఈటి భాగ్యలక్ష్మి, వేల్పుల రత్నం, మతిన్, వేణు, కొలిపాక సారయ్య, సాదుల రవీందర్ బాబు, మౌటం రవీందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట నుండి బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 23 ఈ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్ తేదీ 20 నుండి 24 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్-ఎస్ఈ నార్త్ పివే కాజీపేట వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని 33,34,45 వార్డులో 70 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, 34 వ వార్డులో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజ్ఞ మున్నూరు కాపు యువజన సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 70 కోట్ల తో జగిత్యాల పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.దాదాపు 20వేల మంది ప్రజలు డబల్ బెడ్ రూం ఇండ్లలో ఉండబోతున్నారు. మౌలిక సదుపాయాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం అన్నారు.జగిత్యాల పట్టణం లో 5 కోట్లతో ఇందిర మహిళా శక్తి భవనం ఏర్పాటు,



రైతు బజార్ తో హెూల్ సేల్ మార్కెట్ అభివృద్ధి అయిందన్నారు.జగిత్యాల పట్టణంలో 6500 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.అర్హులు అందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం అని తెలిపారు. జగిత్యాల పట్టణం లో నలువైపులా మార్కెట్ లు,పార్కులు అభివృద్ధి చేశాం. 40 కోట్ల తో గ్రామాల్లో త్వరలోనే రహదారుల నిర్మాణం కోసం కార్యక్రమాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, బోడ్ల జగదీష్, రజనీ నరేందర్,.కుసరి అనిల్, కూతురు రాజేష్,కూతురు పద్మ, లత జగన్, గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్, కోరే గంగమల్లు, అల్లేగంగసాగర్, నాయకులు క్యాదసు నాగయ్య, దుమాల రాజ్ కుమార్, వెంకన్న, ఆరుముల్ల పవన్, చిట్ల రవి,గంగం వేణు, కత్రోజ్ గిరి, సుమన్ రావు, ప్రభాత్, శరత్ రావు, రంగుమహేష్, పుల్ల మల్లయ్య, పోతునుక మహేష్, అహమ్మద్, పవన్ గౌడ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, శ్రీనివాస్, మహేష్,గట్టు రాజు,ఏనుగుల రాజు, జంగిలి శశి, కోటేశ్వర రావు, దాసరి ప్రవీణ్, లవంగ శ్రీనివాస్, సంకే మహేష్, ఏ ఈ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులు, అక్రమ కేసులు

## - మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు బాపురెడ్డి

**సూర్య-కథలాపూర్**

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, కేసులు పెడుతూ రాష్ట్రంలో దౌర్జన్య పరిపాలన కొనసాగుతోందని మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ తో కలిసి ఆదివారం తాండ్రియాల గ్రామంలో విలేఖరులతో మాట్లాడారు. ఇది ప్రజా పాలన కాదని రాక్షస పాలన నడుస్తుందని పేర్కొన్నారు. సంవత్సర కాలంలోనే తెలంగాణ ప్రజలకు ప్రభుత్వ పని తీరు అర్థమైందని అన్నారు. ఇప్పటి ముఖ్య మంత్రి, అప్పటి పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధికారం కోసం మోస పూరిత వాగ్దానాలు చేసి, నమ్మించి అధికారంలోకి వచ్చి కాలయాపన చేస్తుందని దుయ్య బట్టారు. పథకాలను అమలు చేయాలని ప్రశ్నిస్తే చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మా పార్టీనే గెలుస్తుందని పేర్కొన్నారు.

**- ఎమ్మెల్సీ కవిత చొరవ తోనే పసుపు బోర్డు ఏర్పాటు**

**కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ**

నిజామాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు



ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవ తోనే పసుపు బోర్డు ఏర్పడిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ అన్నారు.ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:రుద్దరించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ మాజీ అధ్యక్షురాలు తుల ఉమ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పాదయాత్రలో భాగంగా షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని హామీ ఇచ్చారని రైతుల దృష్ట్యా ఫ్యాక్టరీ తెరిపిస్తే రైతుల చెరుకు పంటను సాగు చేసుకునే అవకాశం ఉందని,ఇచ్చిన హామీల అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఫ్యాక్టరీ తెరిపించాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటాలు చేయడానికి ఎప్పుడు ముందుంటామని హెచ్చరించారు. అంతకుముందు శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం గంబీర్ పూర్‌లో ఇటీవల మరణించిన గుంటుక పరశురాం కుటుంబంను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జెడ్పీ టీసీ నాగం భూమయ్య, గంద్ర గంగరావ్, బాల్క సంజీవ్, తెడ్డు ప్రశాంత్,పానుగంటి తీరు జాని, బద్దం శ్రీనివాస్, నల్ల బాపు రెడ్డి, కాసరపు జలంధర్, సురకంటి విజయ, పోలు లావణ్య, కాల్వ సత్యనారాయణ, ఎన్నమనేని సాగర్ రావు, గొల్లమాడ గణేష్, గండి తిరుపతి తదితరులు ఉన్నారు.



## సమతా సైనిక్ ధళ్ జిల్లా అధ్యక్షునిగా కాయితి శంకర్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు లింగన్న అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కాయితి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మెట్టు దాస్, ఉపాధ్య క్షులుగా కోరు శంకర్, చెట్పల్లి నరేందర్, మద్దెల ఆనంద్, సహాయ కార్య దర్శులుగా మ్యాదరి శ్రీహరి, పుప్పాల గంగారెడ్డి,కోశాధికారిగా తక్కల్ల దేవయ్య,కార్యవర్గ సభ్యులుగా జూపల్లి నరేందర్,భూపాల సంజీవ్,కారంగుల వసంతరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె, సంజయ్ భోధీ, నారాయణ వాగ్మారాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో సమతా సైనిక్ ధళ్‌ను గ్రామ గ్రామాన విస్తరిస్తామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా శేఖర్

**సూర్య-కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన తెడ్డు శేఖర్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియ మిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐలాపురంలో జరిగిన వెయ్యి గొంతులు లక్షా డప్పుల కార్యక్రమంలో భాగంగా ఏపూరి సోమన్న సమక్షంలో నియామక పత్రం అందజేశారు. నూతనంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియమకమైన శేఖర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముప్పయి సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేశారని,ఆయన ఆద్వర్యంలో వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు, లక్షా డప్పుల కార్యక్రమంలో మేధావులు, అధికారులు, రాజాకీ య నాయకులు తదితరులు పాల్గొననున్నారని తెలిపారు.ఈ సంద ర్భంగా ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, మాట్ల బుచ్చన్న ఉన్నారు.

## మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య-కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతుగాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రెట్కతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని దేవున్ని కోరుకున్నానని తెలిపారు. అంతకుముందు ఆయనను ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు పూర్ణ కుంభంతో ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆనంతరం ఆర్ఎంపి, పిఎంపిలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సేవా భావాన్ని చాటుతున్న శ్రీరాముల పల్లె యువకులు

**- బాధితునికి రూ 40,000/- ఆర్థిక సాయం అందజేత**

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లెకు చెందిన యువకులు బాధితులకు అండగా నిలిచి సేవా భావాన్ని చాటుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 2016-17 సంవత్సరంలో ఎస్ఆర్పి సేవాసమితి వాట్సాప్ గ్రూప్ నెలకొల్పి ఈ గ్రూప్ ద్వారా ఎన్నో కుటుంబాలకు వివిధ రూపకంగా అండగా నిలిస్తున్నారు ఎస్ఆర్పి సేవా సమితి గ్రూప్ అడ్మిన్ కిష్టంపేట రమేష్ రెడ్డి. పేదవారికి కష్టకాలంలో ఉన్న వారికి మనకు తోచిన విధంగా సహాయం చేయాలి, ఇతరులతో చేయించాలి ఇదే లక్ష్యంతో ముందుకు వెళున్నారు. అందరి సహకారంతో ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్‌కు గురై తలకు తీవ్ర గాయమై అత్యవసరంగా ఆపరేషన్ కావాలి అని డాక్టర్లు చెప్పగా వెంకటేష్ తండ్రి అయిన రమేష్ ఫోన్ ద్వారా విషయం చెప్పగానే వెంటనే గ్రూపులో నిరుపేద కుటుంబానికి అండగా ఉండండి అని పోస్ట్ చేయడం జరిగింది. కూలీ కుటుంబానికి చెందిన పసునూటి వెంకటేష్‌కు ఎస్ఆర్పి సేవా సమితి గ్రూపులో పోస్ట్ పెట్టగా స్పందించిన యువకులు ఎవరికి తోచిన విధంగా వారు సుమారుగా రూ 40,000/- వెంకటేష్ కుటుంబానికి ఆన్లైన్ పేమెంట్ అందించారు. సహాయం అందించిన అందరికీ పసునూటి వెంకటేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలో ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది నిరుపేదల కు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్, డా.విజయ్,నాయకులు శ్రీనివాసరావు,ప్రభాత్ సింగ్ ఠాగూర్, రాజమౌళి,రంగు మహేష్,చంద శేఖర్, ఏనుగుల రాజు, రవి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**



టి ఎస్ టి యూ జగిత్యాల జిల్లా శాఖ నూతన సంవత్సర-2025 క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము,టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,ఎం శ్రీనివాస్ రెడ్డి,పోచంపల్లి కొమురయ్య,జిల్లా ఆర్థిక కార్యదర్శి లింగంపల్లి లచ్చయ్య,నాయకులు అల్లే పరమేశ్వర్,కటకం సురేందర్, రవి, సత్యనారాయణ,విజయ్,మహేందర్,సాయి, శ్రీధర్,దేవదాస్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

## - కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని, కావాలనే టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని, బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి



గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్‌లు నిత్యం ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోగా 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, దాన్నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్,చీకట్ల మొండయ్య, కల్లేపల్లి జానీ,పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్,తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య,ప్రేమ్ చందర్ రావు, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా మురళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభలతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలందరికి సమానత్వం కోసమే భారత రాజ్యాంగం

## - 75 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కాలేదు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

దళిత వర్గాలకు రక్షణ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరి సమానత్వం కోసమే నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని అన్నారు భారత రాజ్యాంగం ఆమోదం పొంది75 సంవత్సరాలు పూర్తవుతున్న దేశ ప్రజలందరికీ పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు అందలేదని రాజ్యాంగం అమలు కాలేదని ఆయన ఆవేదన చెందారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ పట్టణంలో చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో చొప్పదండి దుర్గ ప్రసాద్, శ్రీ మారపల్లి రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మాట్లాడారు ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో



శ్రమించారని వారి యొక్క కృషి ఫలితమే ఈరోజు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయి దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా సమానత్వంగా ఎదిగేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదని రాజ్యాంగం అమలు కోసం కృషి చేయాలి బహుజన సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ మారపల్లి రవికుమార్ మాట్లాడారు దేశంలోని దళితులకు రక్షణగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉందన్నారు అన్ని రంగాల్లో ఎదిగేందుకు దళిత అనగారిన వర్గాలు బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల నేతృత్వంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో- కన్వీనర్ శ్రీ బొచ్చు శంకర్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని, కపలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో శ్రీ బొంకూరి మోహన్ సింగరేణి అడిషనల్ మేనేజర్, శ్రీ ఐరేని ఉదయ్ కుమార్, శ్రీ బైరం సదానందం, శంకర్ దయాల్ శర్మ, చిలుకల రవి, భక్తుల దేవేందర్ రెడ్డి, ఎండి బషీర్, కల్వల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

### సీతారామ సేవాసదనకు నూతన అంబులెన్స్ బహుకరణ

**సూర్య మంథని**



మంథని ప్రాంత ప్రజల సేవకొరకు శ్రీ సీతారామ సేవాసదన్‌కు నూతన అంబులెన్స్‌ను మంథనికి చెందిన యజ్ఞంభట్ల ప్రవీణ రాజేశ్వర్, సి ఎస్ ఆర్ బోయింగ్ ఇండియా మరియు రజత్ జైన్, ప్రెసిడెంట్ డాక్టర్స్ ఫర్ యు, బోయింగ్ ఇండియా వారు బహుకరించారు. ఈ నూతన అంబులెన్స్ ను శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజి ప్రారంభిం చారు. వాహనాన్ని బహుకరించిన రజత్ జైన్ మరియు యజ్ఞం భట్ల ప్రవీణ రాజేశ్వర్‌లకు సీతారామ సేవాసదన్ అధ్యక్షులు, సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సదన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షు లు కె.శ్రీనివాస్, కార్యదర్శి డి. గణపతి, సంయుక్త కార్యదర్శి పి.ప్రహ్లాద్, కోశాధికారి ఎస్.అంబరీష్, సభ్యులు సువర్ణ చంద్ర శేఖర్, ఎన్.హరి, అవధాని గారి జ్యోతి, టీ.రాధా కృష్ణ పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఒకే స్కూల్లో చదువ ుకొని ఎన్నో ఏండ్ల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్న పాత విద్యార్థులు ఆనందంగా గడిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట ప్రభుత్వ పాఠశాలలో చదివిన 2005 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి విద్యను బోధించిన టీచర్లను సన్మానించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు చదువుకున్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి కంజుల కిషోర్ అధ్యక్షతన జరిగింది.ఉపాధ్యాయులు నారాయణ, స్వామి దాస్, సీతా బాయ్,సునీత, వసంత, స్వరూప, బుడగ కుమారస్వామి, జానీ శాన్ భాష తో పాటు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

### నేటి నుండి ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 20 నుండి 24 వరకు పెద్దపల్లి టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం ఆవరంలో రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు టివిఏసి జెఏసి జిల్లా చైర్మన్ మల్లోరి కిషన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, ఎం.ఎల్లయ్య, కో కన్వీనర్ కాంపెల్లి రఘు, జడల సత్యం, కోశాధికారి దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టీజన్లను వెంటనే కన్వర్షన్ చేయాలని ఆతరువాత జెఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలకు జిల్లా నుండి ఆర్టిజన్ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిలే దీక్షలకు జిల్లాలోని విద్యుత్ అధిక్రారుల, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. తాటి చెట్టు మీద నుంచి పడ్డ గీత కార్మికుడు వడ్లకొండ నారాయణ, ప్రమాదంలో గాయపడిన కూచన కనకయ్య పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇటీవల మిడివెల్లి శంకర్, కోల కవిత, జూలేఖ బేగం, భూత గడ్డల మల్లయ్యలు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్యార్మీ షరీఫ్ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జార్మి షరీఫ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాల్గొని ప్రార్థనలు చేశారు. అసోసి యేషన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బారి, ప్రధాన కార్యదర్శి సోమిషెట్టి తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ అజయ్, జాయింట్ సెక్రటరీ ఎండీ జహంగీర్, క్యాషియర్ ఎండీ అఫ్జల్, తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సంఘ లారీ యమానులు పెద్ద ఎత్తున పాల్గొని లారీ యాజమానుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవాపూర్ సగర (ఉప్పర) సంఘం భవనము వద్ద 2025 నూతన క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు మర్కు లక్ష్మణ్ సగర సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాఘవాపూర్ సగర సంగం అధ్యక్షులు తాడిశెట్టి బిక్షపతి, సభ్యులు గాండ్ల సదయ్య, చిదురాల శ్రీనివాస్, ఎంజల శ్రీనివాస్, కానుగంటి శ్రీనివాస్,మరకు నరేష్, ఎంజల విజయ్, తాడిశెట్టి సదయ్య, కొడపాత్రి సతీష్, శ్రావణ్,సమ్మయ్య, రాజమౌళి,సారయ్య,సందీప్, రమేష్, జేడీ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

### కిటికీలు, తలుపుల మరమ్మత్తులకు రూ.16.41 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీలో కిటికీలు, తలుపుల మరమ్మత్తులకు రూ.16.41 లక్షల నిధులను యాజమాన్యం కేటాయించింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి ఈ నిధులను జిఎం నరేంద్ర సుధాకర రావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేందర్ కుమార్ ప్రతిపాదనలు పంపించారు. మెయింటెనెన్స్, రిపెయిర్స్(ఎంఅండ్ఆర్) కింద ఈ నిధులకు టెండర్లు పిలిచారు.

# రోడ్ భద్రత నియమాలను పాటించాలి

## - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య కోనరావుపేట**

భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నా రు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని కోనరావుపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ ని జెండా ఊపి ఏ ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను రోడ్ భద్రతపై చైతన్య పరిచేందుకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.రోడ్ యాక్సిడెంట్ మరణాలు, డ్రంకన్ డ్రైవ్ కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని



సూచించారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని ఏఎస్పీ సూచించారు.గ్రామాల్లో మూల మలుపుల వద్ద సూచిక బోర్డ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. దీంతో రోడ్ ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలి**

**- ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**



ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ వాడకంపై ఎస్సై ఎల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వ రాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందంచే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డలో పోలీస్ కళాబృందాలచే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముత్తారం ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో కళాబృందాలచే అవగాహన సదస్సును ఏర్పాటు చేయ డం జరిగింది. పోలీస్ కళాకారులు సైబర్ నేరాల గురించి, ఆంటీ గంజాయి, ఆత్మహత్యల గురించి ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముత్తారం ఎస్సై జి నరేష్ మాట్లాడుతూ తెలియని నెంబర్ల నుండి ఫోన్ కాల్ వస్తే ఎవరికి ఓటీపీలు చెప్పకూడదని మనకు తెలియకుండా ఎకౌంటు నుండి డబ్బులు పోతే వెంటనే సైబర్ క్రైమ్‌లో, సంబంధిత బ్యాంక్ మేనేజర్కు కంప్లైంట్ చేయాలని తెలిపారు. గంజాయి బారిన పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. ట్రాఫిక్ విధానాలను తెలుసుకొని మెలగాలని, చిన్న చిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకోకూడదని సమస్యను చంపాలి కానీ జీవితాన్ని చంపుకోకూడదని ఎస్సై తెలిపారు.

## కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య వేములవాడ**







వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీ లక్ష్మినారాయణ భాగవతార్‌చే హరికథ, 10 గంటలకు వేదవతి, భాగవతారిణిచే హరికథ అపర్ణ భార్గవ్ కర్ణాటక గాత్రచే కచేరి, 11-30 గంటలకు తిరుమల, లతచే సంగీత కచేరి, మధ్యాహ్నం 3 గంటలకు దుర్గ మైత్రేయిచే వీణ సోలో కచేరి, సాయంత్రం 4.30 గంటలకు పెండ్యాల భార్గవి, హరికృష్ణచే సంగీత కచేరి, 5.30 గంటలకు స్వరాలయ పద్మ బృందంచే సంగీత కచేరి నిర్వహించారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**సూర్య గంభీరావుపేట**




ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లు కొట్లాడి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న వర్గీకరణ మాదిగల హక్కు అని అన్నారు.వర్గీకరణ ద్వారానే ఎస్సీ ఉపకులాలకు లబ్ధి చేకూరుతుందని,తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగ, ఉపకులాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్ఎంపీలకు గుర్తింపునివ్వాలి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి తగిన గుర్తింపునివ్వాలని ఆర్ఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐదరి శ్రీనివాస్ కోరారు.ఆదివారం సమావేశమైన ఆర్ఎంపీల సమస్యల గురించి మాట్లాడారు.ఇదివరకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాలను కొనసాగిస్తూ సర్టిఫికెట్లు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తక్షణ వైద్యసేవలకు, ప్రాథమిక చికిత్స చేస్తూ ఉపాధిని పొందుతున్నామని, అర్హత లేదంటూ తమపై దాడులు నిర్వహించడంతగదన్నారు. ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే తాము, ఎదుర్కొంటున సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు.నిజంగానే గ్రామీణ ప్రజలకు పూర్తి స్థాయిలో ఆర్ఎంపీల ద్వారా వైద్యం అందాలంటే దాడులు చేయకుండా శిక్షణ ఇప్పించాలన్నారు. శిక్షణ తర్వాత ఏ తరహా వైద్యం చేయాలో వివరించాలని, ఆ పరిధి దాటితే వారిపై చర్యలు తీసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపెల్లి ప్రభాకర్, సీనియర్ ఆర్ఎంపీ లు జొన్నల శ్రీనివాస్, బాలరాజు, పయ్యావుల రమేష్,దేవానందం, సత్యం, రాములు, భాస్కర్ రెడ్డి,నర్సయ్య, తాళ్ళపల్లి శంకర్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## మంద కృష్ణ మాదిగ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**సూర్య మంథని**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మెస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంతిని చందు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం మంథని పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ ఐ కె .సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. మంద కృష్ణ మాదిగను చంపుతామని బెదిరింపులకు పాల్పడిన పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అగ్గిమల్ల కొమురయ్య, కాశిపేట మదనయ్య, మంథని కళాకారుల డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి నాగరాజు మాదిగ, మరియు రామగల్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీలు జయప్రదం చేయండి

**సూర్య కొత్తపల్లి**

నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. దేశం కోసం స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి నేతాజీ అని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని తెలిపారు.ఆయన వెంట ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**



ప్రజా సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చినది అని తక్షణమే ఆ హామీలను నెరవేర్చాలని తెలిపారు.

## అడ్లూరి చొరవతో ప్రారంభమైన బ్రిడ్జి పనులు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి పాత గూడూరు రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు గతంతో విద్యుత్ శాఖ అధికారులు, బ్రిడ్జి కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన సంగతి విదితమే, ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రత్యేక చొరవతో అధికారులను ఆదేశించడంతో ఆదివారం బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. బ్రిడ్జికి ఇరువైపులా మట్టి రహదారి నిర్మించడం తో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి**

**సూర్య మంథని**



ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కులాల సర్వే (కుల గణన) ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపిస్తూ, నిర్ణీత ధృవీకరణ తర్వాత, అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయబడతాయన్నారు.అలాగే మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని, అదే సమయములో ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారని, ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం మంథని మునిసిపల్ పరిధిలో నిర్వహించే వార్డు సభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించాలని ఆమె పేర్కొన్నారు.

## మెడికేర్ స్కీమ్ కోసం విశ్రాంత ఉద్యోగుల ఎదురు చూపులు

**- కోల్ ఇండియా లో గడువు పెంచారు**

**- సింగరేణి లో సంగతేమిటి?**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు గనుల్లో పని చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ (సీ.పీ.ఆర్.ఏం.ఎస్) ను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 2018 లో ఈ స్కీమ్ ను తీసుకువచ్చారు. సింగరేణి లో విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులకు ఆరోగ్య బీమాగా పేర్కొనవచ్చు. రిటైర్డ్ ఉద్యోగి, ఆయన భార్యకు ఈ స్కీమ్ లో రూ.8 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు. ఈ స్కీమ్ చేరే వరకు రూ.40 వేలు చెల్లిస్తే, సింగరేణి యాజమాన్యం రూ.18 వేలు చెల్లిస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో 28 వేల మంది ఈ స్కీమ్‌లో ఉన్నారు. కాగా నూతనంగా ఈ స్కీమ్ లో చేరే వారికి కోల్ ఇండియా లో మార్చి నెలాఖరు వరకు అవకాశం కల్పించారు. సింగరేణి లో ప్రతి నెల డిసెంబర్ లో ఈ స్కీమ్ లో చేరే అవకాశం కల్పించే వారు. కానీ ఈ సారి ఇంకా నూతన సభ్యులకు అవకాశం ఇవ్వక పోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

## సింగరేణి లో ఈ నెల 21,22వ తేదీన మెడికల్ బోర్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఈ నెల 21,22వ తేదీన కారుణ్య నియామకాల కొరకు కొత్తగూడెంలోని మెయిన్ హాస్పిటల్‌లో మెడికల్ బోర్డు నిర్వహించడం జరుగుతుందని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

# బంగారు మైసమ్మ తల్లి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

భక్తులకు కొంగుబంగారమై వరాలనిస్తున్న బంగారు మైసమ్మ తల్లి ఉత్సవాలను ఆదివారం రోజున హౌసింగ్ బోర్డు కాలనీలోగల నారదాసు వసంతరావు-స్రవంతమ్మ దంపతుల ఇంట్లో ప్రతిష్టించిన బంగారు మైసమ్మ తల్లి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ఉదయం నుండే భక్తులు తరలివచ్చి. అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.. కోరిన కోర్కెలు నెరవేరాయని భక్తులు వివిధ రకాలుగా అమ్మవారికి మొక్కులు సమర్పించారు. కొంతమంది యాటపిల్లలతో మరి కొంతమంది బోనముతో, ఇంకొందరు నిలువెత్తు బంగారం (బెల్లం)సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలని భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. కళాకారులు పాడిన అమ్మవారి కీర్తనలు భక్తులను పులకించేల చేసాయి. సుమారు 1000 మంది భక్తులు అమ్మవారిని



దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నారదాసు వసంతరావు మాట్లాడుతూ మా ఇంట్లో వారికీ కలలో అమ్మవారు దర్శనం ఇచ్చి ఇంట్లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయాలని చెప్పారని, ఈ సందర్భంగా గత పది సంవత్సరాల క్రితం అమ్మవారి విగ్రహాన్ని మా ఇంట్లోనే ప్రతిష్టించామని ఇంట్లో అమ్మవారు వెలసిన విషయం తెలుసుకున్న భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని ధర్శించుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు సంక్రాతి పండుగ తరువాత వచ్చే మొదటి ఆదివారం రోజున మరియు ఆషాడమాసంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని మొదట 25 కిలోల బియ్యంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని మొదలు చేశామని ఈరోజు సుమారు 200 కిలోల బియ్యంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు వెలసిల్లిందని,అమ్మవారిని చాలామంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు.వారు కోరిన కోరికలు నెరవేరడంతో వచ్చి ఇక్కడ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన ఒక భక్తురాలు మాట్లాడుతూ తన భర్తకు అనారోగ్య కారణాలతో ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాలేదని, అమ్మవారిని దర్శించుకున్న తర్వాత వ్యాధి పూర్తిగా నయమై సంపూర్ణంగా కోరుకున్నారని తెలిపారు. ఇలా అనేకమంది భక్తులు వారి వారి అనుభవాలను తెలియజేశారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం

## - సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారంలో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పడున్నదించడం విశేషం అన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బీసీ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, తాజద్దీన్, శీకాంత్, సుకురద్దీన్, శంకర్, మజీద్, మాజిబ్, జ్యోతి రెడ్డి, ఖాజామియా, నాసిరద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జపాన్ కరాటే ఇంటర్నేషనల్ డిప్లొమా

- పట్ట పొందిన డాక్టర్ బొల్లి ఐలయ్య
- 30ఏండ్లుగా వేలాది మందికి కరాటే శిక్షణ

**సూర్య చిగురుమామిడి**





చిగురుమామిడి మండల కేంద్రాని చెందిన బొల్లి ఐలయ్య జపాన్ కరాటే ఇంటర్నేషనల్ డిప్లమాను ఆదివారం హైదరాబాదులో అందుకున్నారు. జపాన్ కరాటేలో గత 30సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో జిల్లాలకు కరాటేను పరిచయం చేసినటువంటి డాక్టర్ బొల్లి ఐలయ్య జనవరి 19న ఆదివారం హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ ట్రైనింగ్ క్యాంపులో డిప్లమా అందుకున్నారు. ఈ క్యాంపులో వివిధ దేశాలు అమెరికా, రష్యా, న్యూజిలాండ్,జపాన్,శ్రీలంక, ఆస్ట్రేలియా,థాయిలాండ్ తదితర దేశాల నుంచి దాదాపుగా 2వేల మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకుగాను కరీంనగర్ జిల్లా నుండి ఇంటర్నేషనల్ డిప్లమా ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ ఇమురి శిహాన్,తనియమ శిహాన్ చేతులమీదుగ డాక్టర్ బోల్లి ఐలయ్య అందుకున్నారు. ఇందుకుగాను మాజీ ఎంపీపీ కోత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,అకువరం శివప్రసాద్,రమేష్,భానుతేజ, రవితేజలు తమకు విద్యనేరిపిన గురువు డాక్టర్ బోల్లి ఐలయ్యకు అభినందనలు తెలియజెచేశారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలలో 18 బాలుర జట్లు, 8 బాలికల జట్లు పోటీలలో తలపడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యత పెంచుకోవాలని, క్రీడలు క్రమశిక్షణను పెంచుతాయని అన్నారు. జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలో విజేతలైన వారిని త్వరలో వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు మోటం రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నీరటి రమేష్, సందీప్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ముత్యం రాజు, గందె శ్రీనివాస్, దామోదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా గుండేటి శివ శంకర్


**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండేటి శివశంకర్ భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను సన్మానించారు. రాబోయే రోజుల్లో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమరసింహా రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొన్నం చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన సిరిపురం నాగ ప్రసాద్ - లావణ్య దంపతులు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండల కేంద్రంలోని కమాన్పూర్ గ్రామానికి చెందిన బూదాసు వెంకటేష్ గత కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందగా తన ఆర్థిక సమస్య గురించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిపురం నాగప్రసాద్ ఆయన సతీమణి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి సిరిపురం లావణ్య బూదాసు వెంకటేష్ గారి సగృహానికి విచ్చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ చిక్కును అందజేశారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేశారు. విగ్రహ ప్రతిష్ట కోసం భూమిదాత కర్ర పోచయ్య, అలాగే విగ్రహ దాతలు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,దొంత రవి, గ్రామ మాలకుల పెద్దమనిషి శ్రీనివాస్,మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్, అంజయ్య, బూట్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు, నాయకులు చెవుల మల్లేశం, తిరుపతి శంకర్, కర్ర రమేష్, రవి, నర్సయ్య, కొమురయ్య,శంకర్, సంజీవ్, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య జమ్మికుంట**



గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం అదే పాఠశాలలో కలుసుకొని తమ మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపురూప సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథం, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందంలను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూ కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కలెక్టరేట్లో సోమవారం నాడు (20.01.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులందతా క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఉషోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఉషోదయ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. 2001 - 02లో పదవ తరగతి చదివిన విద్యార్థులు సమావేశమై తమకు బోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మండల వీరస్వామి, చిలుకమారి సత్యరాజ్, గోపాల్,శ్రీనివాస్, నాగుల విక్రమ్, డాక్టర్ ఉమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోచి కులస్తుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా..

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. - మోచి ఆత్మగౌరవ సభ..

**సూర్య వేములవాడ**

మోచి కులస్తుల సమస్యలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర అధ్యక్షుడుగా కొండ్లెపు ముత్యం ప్రధాన కార్యదర్శిగా ,కొండ్లెపు సుధాకర్ ఉపాధ్యక్షులుగా రామచంద్రం ,ఓటారికారి భూమేష్, కావల్ల బిక్షపతి, సంయుక్త కార్యదర్శిగా ప్రవీణ్ కోశాధికారిగా ,కొండ్లెపు సాయిలు ల ప్రమాణ స్వీకారం వేములవాడ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ,ఆది శ్రీనివాస ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.. కులము ఒక బలం బల్గం లాంటిదన్నారు.. మన పూర్వీకులు అనేక కులలను ఒక సమూహంగా ఏర్పాటు చేసుకొని ఒకరి ఒకరు సహాయ సహకారాలు అందించుకునేవారని తెలిపారు. కుల సంఘాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని అన్నారు.మోచి ఆత్మగౌరవ భవనం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. మోచి కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేస్తా అని చెప్పారు. చర్మకార వృత్తిపై ఆధారపడుతున్న మోచీలు కార్పొరేట్ సంస్థలు రావడం వలన వారి జీవన ప్రమాణాలు దయనీయంగా మారి పొట్ట గడవని పరిస్థితిలో ఉన్నాయని బాధ వ్యక్తం చేశారు. వారి సమస్యలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ముఖ్యమంత్రి ,దృష్టికి తీసుకువెళ్తానన్నారు. రాష్ట్ర రాజధానిలో మోచి ఆత్మ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం ,నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.




అంతేకాకుండా ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న సన్నిధిలో మోచే కులస్తులకు సత్ర నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయింపు చేస్తానని అన్నారు. రాష్ట్రమూచి సంగం అధ్యక్షులు కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ రోడ్డుమీద చెప్పులు కొట్టుకొని జీవన ప్రమాణాలు వెల్లదిస్తున్న వారి ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ప్రభుత్వ విప్ కు విన్నవించారు. లీడ్ క్యాబ్లో ప్రత్యేక స్థానం కల్పించేంతవరకు పోరాటం చేస్తానని అన్నారు. ప్రతి మోచి బిడ్డకు లెడ్ క్యాప్ లో గాని ఎస్సీ కార్పొరేషన్ ద్వార ,సి సబ్సిడీ రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ,ఎన్నికల అధికారి వ్యవహరించిన విశ్రాంత ఎన్నికల అధికారి రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్, కావాలా సురేష్, కావల్ల బాలకృష్ణ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచర్ల చంద్రమౌళి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ,కొండపు సాయిలు, యాదగిరి, చంద్రశేఖర్, మోచి కులస్తులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

# వ్యవసాయ సాగుకు యోగ్యం కానీ భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి తొలగించాలి

## - కోనరావుపేట మండలం మరిమడ్ల లో ఆకస్మిక తనిఖీ చేసిన - రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట**

వ్యవసాయ సాగుకు యోగ్యం కాని భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం కోనరావుపేట మండలం మర్రిమడ్ల లో సర్వే కొనసాగు తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే కొనసాగుతుండగా రికార్డులను ఆయన పరిశీలించారు. రైతు భరోసా పథకం సాగు చేసే రైతులందరికీ అందుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యంకాని భూములను తొలగించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం పలువురు ప్రజలు కలెక్టర్ ను కోరగా,



త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

**- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ**

మర్రిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులు, హాస్టల్ భవనం, డైనింగ్ హాల్, కిచెన్, స్టోర్ రూమ్ పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కామన్ మెనూ అమలు పై ఆరా తీశారు. ప్రహరీ పూర్తిగా నిర్మించాలని, బోర్ వేయించాలని కలెక్టర్ కు విద్యాలయం ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రహరీ, బోర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కోనరావుపేట ఎంపీడీవో ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ఎంపిడివో శంకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

---

# 'ఖని' లో కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు

## -క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం -అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో పాల్గొనే పోలీసు క్రీడాకారుల ఎంపిక కోసం ఆదివారం పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24 X 7 విధిని ర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో నూతనోత్సాహాన్ని నింపడం జరుగుతుందని అన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమని, గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదని గుర్తు చేశారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం



ముఖ్యమని, నిత్యం విధినిర్వహణలో నిర్విరామంగా విధులు నిర్వహించే పోలీసులకు స్పోర్ట్స్, గేమ్స్ నూతన ఉత్సాహంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. పోలీసు సిబ్బందికి పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని పెంచుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని గెలుపోటములను ఏదైనా స్పోర్ట్ యు స్పిరిట్ గా తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని డీసీపీ రాజు కోరారు. ఈ పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథెలిటిక్స్ క్రీడలు జరిగాయి. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్ తదితరులతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

---

# అర్హుల ఎంపిక వార్డు సభల తేదీలు ఇవే

## -దరఖాస్తుల పై మొబైల్ నెంబర్ తప్పనిసరిగా రాయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21, 22, 23 తేదీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ ఉదయం 1, 2, 11, 12, 21, 22, 31, 32, 41, 42 మధ్యాహ్నం 3, 4, 13,14, 23, 24, 33, 34, 43, 44 డివిజన్ లలో వార్డు సభ్యులు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా 22 వ తేదీ ఉదయం 5, 6, 15, 16, 25, 26, 35, 36, 45, 46 మధ్యాహ్నం 7, 8,17,18, 27, 28, 37, 38, 47, 48 డివిజన్ లలో సభలు జరుగుతాయని చెప్పారు. అలాగే 23 వ తేదీ ఉదయం 9,19, 29, 39, 49, మధ్యాహ్నం 10, 20, 30, 40, 50 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులపై ఖచ్చితంగా మొబైల్ నెంబర్ రాయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

## - ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని,ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా,కొత్త చేరువు,చంద్రంపేట,అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.బైక్ ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది,బెటాలియన్ సిబ్బంది,పట్టణ ప్రజలతో కలిసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని,ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని,అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని,వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని,ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐ లు కృష్ణ, వీరప్రసాద్,ఆర్ఐ రమేష్,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది,పట్టణ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులంతా క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల ప్రాణాలపై లేదు

## - కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓసిపి-5 అధికారులు
## - ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోషం

**సూర్య-గోదావరిఖని:** సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాల విషయంలో అధికారులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఆ యూనియన్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రామగుండం ఏరియా-1 పరిధిలోని ఓపన్ కాస్ట్ ప్రాజెక్ట్-5 అధికారులు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ట్రేనింగ్ లేని ఆపరేటర్ లతో వాల్వోలను నడిపించి వాల్వో ప్రమాదానికి ఓసిపి-5 అధికారులే కారణమని అన్నారు. టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్ లతో పనులు చూపిస్తున్నారని, కార్మికులు ప్రమాదాలకు గురైతే అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. ఓసిపి-5 లో అధికారుల నిర్వాకం వల్ల శనివారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు.




ఓసిపి-5 అధికారులు కార్మికుల సమస్యల పరిష్కారం లో గుర్తింపు సంఘం కు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రత పై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్ లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులౌతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని ఎల్లయ్య, పోషం హెచ్చరించారు. కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం లో అధికారులు విఫలమయ్యారని, ఇంకా కొద్ది రోజుల్లో వేసవి కాలం వస్తున్న దృష్ట్యా ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్ ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. అదేవిధంగా గుర్తింపు యూనియన్ కు సంబంధించిన మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఇతర యూనియన్ లు చెప్పే తప్పుడు మాటలు పట్టించుకోవద్దని వారు కోరారు. కార్మికుల హక్కుల కోసం, సంస్థ అభివృద్ధికి ఏఐటియుసి కృషి చేస్తుందని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్, ఆకునురి శంకరయ్య, గొడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేశ్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేశ్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చివరి మడి వరకు సాగునీరందిస్తాం

## - నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి జలాలను విడుదల చేసిన అధికారులు
## - ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

రైతులు సాగుచేసిన యేసంగి పంటలకు చివరి మడి వరకు సాగునీరు అందించడానికి గంగమ్మ తల్లి గంగాధర గడ్డపై పరవళ్లు తొక్కిందని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం నారాయణపూర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలను విడుదల చేయడంతో గోదారమ్మ పరవళ్ళు తొక్కింది. చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సాగుచేసిన ఇంచు భూమి కూడా ఎండిపో కూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి ఎమ్మెల్యే నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల



చేయించిన్నట్లు తెలిపారు. తాము సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో నీటిని విడుదల చేయించిన మేడిపల్లి సత్యం కు రైతుల కృతజ్ఞతలు తెలిపారు చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావద్దని, రైతులు సాగు చేసిన చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని భరోసా కల్పించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏనాడు జనవరి మాసంలో నీళ్లను విడుదల చేయించలేదని పేర్కొన్నారు. పంటలకు నీరు అందించాలంటే రాళ్ల వాన పడి పంటలు నష్టపోయామని అనుకోవాలని రైతులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదన్నారు. అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించామని తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జనాలను విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాలు చేసుకుని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన బిఆర్ఎస్ నాయకులు

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం దేశాయి పల్లె గ్రామ శివారులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్థానిక రైతులతో కలిసి పరిశీలించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 338వ సర్వే నెంబర్ లో 550 ఎకరాల భూమిలో 220 ఎకరాల భూమి ఫారెస్ట్ అధికారులు తీసుకుంటే,60 ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారు. మిగులు భూమి అన్యాక్రాంతమైంది ఏండ్ల కాలం నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు లేవు మిగతా వాళ్లకు పట్టాలు ఎలా వచ్చాయి, కేటీఆర్ తన అనుమాయులకు వందల ఎకరాల అప్పజెప్పడానికి అప్పటి కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చాడు. గత ప్రభుత్వంలో అసలైన రైతులు అధికారుల దగ్గరికి పోయినా పట్టించుకోలేదు, రైతుబంధు పేరిట ఎంత దోపిడీ జరిగిందో తెలియజేయడానికి ఇది ఒక నిదర్శనం,రైతుబంధు సొమ్మును రాబందుల్లా మెక్కితిని,రైతుబంధు ఇవ్వలేదని మా ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తున్న



నాయకులు గతంలో మీ ప్రభుత్వంలో చేసిన అవినీతిని మరిచారా, ప్రజాధనం ఎలా నిర్వీర్యమైందో చూపెట్టడానికే ఇక్కడికి వచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా వస్తుంది కేటీఆర్ అప్పనంగా దోచు కున్న భూములకు రాదు,మీ తప్పులను భేషరతుగా ఒప్పుకొని భూములను తిరిగి ఇవ్వాలి,లేకుంటే మీరు అప్పనంగా దోచుకున్న భూములను గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు బయటకు తీస్తారు,సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇప్పించే విధంగా బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి ల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,జూపల్లి రాజేశ్వరరావు,మునిగల రాజు,గుగ్గిళ్ల భరత్ గౌడ్, మిరాల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పూర్వ ఘట్టంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడ్డ వాళ్లంతా 50 సంవత్సరాల తర్వాత ఒక్కచోట చేరిన అపూర్వ ఘట్టం సిరిసిల్లలో ఆవిష్కృతమైంది. 50 సంవత్సరాల జ్ఞాపకాలకు సిరిసిల్ల మాన్య ఫంక్షన్ హాల్ వేదిక అయింది. 1974-75 సంవత్సరములు పదవ తరగతి చదివిన అప్పటి పూర్వ విద్యార్థులు ఇప్పటి వృద్ధులు ఒక్కచోట చేరిన అపూర్వ ఘట్టం ఇది. 1974 సంవత్సరంలో సిరిసిల్ల తాలూకాలోని మొట్టమొదటి ప్రభుత్వ బాలుర హైస్కూల్లో పదవ తరగతి చదివిన వారంతా ఆదివారం రోజున కలుసు కున్నారు. 65 సంవత్సరాల వయస్సున్న వీరు వారి కుటుంబ సభ్యులతో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్నప్పుడు ఆడిన ఆటలు చేసిన చేష్టలు ఒక్కొక్కటి గుర్తు చేసుకుంటూ వృద్ధాప్యాన్ని కూడా మర్చిపోయి నిత్య యువకుల్లా కేరింతల కొడుతూ నృత్యాలు చేశారు. ఒకరి నొకరు సుఖసంతోషాల్లో పాలుపంచుకుంటూ అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

# శిఖో కాయ్ షిటోరియు కరాటే బెల్టు పోటీ పరీక్షలు

**సూర్య మంథని**




మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో శిఖో కాయ్ షిటోరియు కరాటే బెల్టు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీపరీక్షల్లో కథ మరియు కుమితి బ్లాక్స్ మరియు కిక్స్ టెక్నిక్స్ పరీక్షల్లో విద్యార్థిని, విద్యార్థులు పలురాకాల బెల్ట్ లకు అర్హత సాధించారు. ఎల్లో బెల్ట్స్ 15 మంది, ఆరెంజ్ బెల్ట్ 15 మంది, గ్రీన్ బెల్ట్10 మంది, బ్లూ బెల్ట్స్ 5 గురు అర్హత సాధించారు. ఈ పోటీ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా పాలకుర్తి పాపయ్య మరియు మాట సంపత్ వ్యవహరించారు. ఈ పోటీ పరీక్షలకు ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రీ రమ సురేష్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వి కె రవి, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సందీప్, జపాన్ సిటోరియు కరాటే అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, పలురాకాల బెల్టులు, అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్చర్స్ నాగలి రాకేష్, కావటి శివ, గణేష్, జడగల శివాని, మెట్టు హాసిని, ఎండి తైబా,కే శ్వేత నందన తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఐదేళ్లలో 30 ప్రమాదాలు...42 మంది మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో గత ఐదు సంవత్సరాలలో ప్రమాదాలు ఈ విధంగా ఉన్నాయి. ముఖ్యంగా ఏ సంవత్సరమైనా జనవరి 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు 12 నెలల కాలానికి గాను ప్రమాదాల వివరాలను సింగరేణి యాజమాన్యం గుర్తిస్తుంది. సింగరేణిలో ...గనులు,... ఓసీపీలు ఉండగా సుమారు 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 2020-2024 సంవత్సరాల మధ్య ఐదు సంవత్సరాలకు గాను 30 ప్రమాదాలు జరుగగా , 42 మంది మృతి చెందారు. 2021 సంవత్సరంలో 7 ప్రమాదాలలో అత్యధికంగా 13 మంది మృతి చెందారు. 2024 లో 6 ప్రమాదాలు జరుగగా, 7గురు మృతి చెందారు. ఈ ఐదు సంవత్సరాల లో సీరియస్ ప్రమాదాలు 464 జరగగా, 476 మంది తీవ్రంగా గాయపడ్డారు. 470 చిన్న ప్రమాదాలు జరుగగా, 486 మంది గాయపడ్డారు. 2023వ సంవత్సరంలో పోలిస్తే ఈ సారి 2024లో ప్రమాదాలు పెరిగాయి అని చెప్పవచ్చు. రక్షణ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సీ అండ్ ఎండీ నునవత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు జి.వెంకటేశ్వర్ రెడ్డి (పా), డి.సత్య నారాయణ రావు (ఈ అండ్ ఏం) లు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో రక్షణ పై అవగాహన పెంచాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, రామగుండం రీజనల్ సేఫ్టీ జీ.ఎం కే.హెచ్.ఎన్. గుప్తాలు పేర్కొన్నారు.

# డ్రైనేజీల మరమ్మత్తులకు రూ.16.13 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లో డ్రైనేజీల మరమ్మత్తులకు రూ.16.13 లక్షల నిధులను యాజమాన్యం కేటాయించింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి ఈ నిధులను జిఎం నరేంద్ర సుధాకర రావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేందర్ కుమార్ ప్రతిపాదనలు పంపించారు. మెయింటెనెన్స్, రిపెయిర్స్(ఏం అండ్ ఆర్) కింద ఈ నిధులకు టెండర్లు పిలిచారు.

# ప్రజల రవాణా కష్టాలు ప్రభుత్వానికి పట్టవా ?

**- బ్రిడ్జిల నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.52 కోట్ల నిధుల మంజూరు**

**- నిధుల ప్రొసీడింగ్‌లను రద్దుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- మండలంలో వెంటనే మూలవాగుపై బ్రిడ్జిలను నిర్మించాలి**

**- కోనరావుపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్**

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మూలవాగుపై, పెంటివాగు పై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధుల మంజూరు జీవో ను రద్దు చేసిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆరోపించారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ నాయకుల తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మూలవాగుపై ఉన్న బ్రిడ్జిలు గత వర్షాకాలంలో కొట్టుకుపోయాయి. గత ప్రభుత్వం ప్రజా రవాణాలను దృష్టిలో ఉంచుకొని మండలంలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ.52 కోట్ల నిధుల జీవో విడుదల చేసింది. కానీ సార్వత్రిక ఎన్నికలు రావడంతో టెండర్లు నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడిచిన గత ప్రభుత్వ విడుదల చేసిన నిధుల జీవో



రద్దుచేసి ప్రజల రవాణా కష్టాలను గాలికి వదిలేసిందన్నారు. కొండాపూర్, వెంకట్రావు పేట గ్రామాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను చేపట్టి యాభై శాతం పూర్తి చేయగా మిగతా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కోరగా ప్రభుత్వం నుండి బిల్లులు రావడం లేదని, మిగతా పనులు చేసేందుకు నిధులు లేవని బిల్లులు వస్తేనే పనులను చేస్తానని కాంట్రాక్టర్ చెబుతున్నాడన్నారు. పది రోజుల్లో కొండాపూర్ బ్రిడ్జి పనులను ప్రారంభించక పోతే గ్రామస్తులందరూ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేషన్ కార్డులో జారీ చేస్తానని చెప్పి ఇంతవరకు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలం పూర్తయిన ఇంతవరకు పెంచుతా మన్న పెన్షన్లు పెంచకపోవడంపై కాంగ్రెస్ పాలనపై ప్రజలు గ్రామాల్లో దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్ రావు,మాజీ సర్పంచ్ కెందె గంగా ధర్, నాయకులు మందాల శ్రీనివాస్,దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,శివతేజ రావు,దేవయ్య, శంకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ నాయకులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ రామిళ్ళ మనోహర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులను సన్మానించారు. సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జారండ్ రాష్ట్రంలోని ధన్బాద్ లో రెస్కూ సిల్వర్ జూబ్లీ అవార్డును పొందిన బత్తుల రమేష్ ను, అస్సాంలో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన కల్చరల్ పోటీలలో మూడవ బహుమతి గెలుపొందిన తాళ్లపల్లి నారాయణ గౌడ్‌ను సన్మానం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూలో ఎన్నో కష్టనష్టాలను చూస్తూ, ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను తెగించి పోరాట పటిమ చూపిస్తూ విజయవంతంగా 25 సంవత్సరాల సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు బత్తుల రమేష్ ను,కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఇంటర్ కల్చరల్ పోటీలలో జానపద నృత్యం విభాగంలో మూడవ స్థానం పొందిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను ఆయన అభినందించారు. వీరిద్దరు ఐఎన్టియుసి యూనియన్ నాయకులు కావడమే కాకుండా,ఆర్జీ-3 రెసిడెన్షియల్ కంపెనీ మెంబర్స్ గా ఉండడం తమకు ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో వీరిద్దరు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎల్లంకి రామారావు, సెంట్రల్ కమిటీ సోషల్ మీడియా కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డి రాజకుమార్, బ్రాంచ్ సెక్రటరీ నరెడ్ల శ్రీనివాసరావు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు సందేల కుమార్, పీవీ గౌడ్, ఫిట్ సెక్రటరీ మందల కొమురయ్య, ఆఫీస్ ఇంచార్జ్ మంగయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్ పెద్ది సమ్మయ్య, బుద్దే సదానందం, సేఫ్టీ కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్, మైన్స్ కమిటీ మెంబర్ సురేష్, క్యాంటీన్ కమిటీ మెంబర్ సత్తయ్య, నాయకులు శ్రీనివాస్, మేకల మారుతి, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణ అమలుకై,**

## వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం కు కృషి చేయాలి

**- ఏమార్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ**

**- మాల మహానాడు అధ్యక్షులు రామ్మూర్తి పై చట్ట పరమైన చర్యలకై పోలీసులకు పిర్యాదు**

**సూర్య, ఇల్లంతకుంట**

ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ అమలుకై వెయ్యి గొంతులు-లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ పిలుపునిస్తూ కోరారు. ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్యభవన్ లో ఏమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 07న,హైదరాబాద్ లో ఏమ్మార్పీఎస్ జాతీయ,వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనకు గ్రామ గ్రామాన, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాల్సిన



అవసరం ఎంతైనా వుందని,ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా కొనసాగుతున్న పోరాటం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుతూ డప్పులు భుజాన వేసుకొని పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి రావడానికి సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 18న శనివారం గోదావరిఖని ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి పాత్రికేయుల ఎదుట మాల మహనాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి ఏమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ను కొట్టి చంపుతామణి, మాదిగ కులస్థులను బెరింపులకు గురిచేస్తూ దురుసుగా మాట్లాడి అనుచిత వాక్యాలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, జిల్లా కో, కన్వీనర్,సావనపెల్లి రాకేష్ మాదిగ,మాదిగ దండోరా కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు పసుల బాల్ రాజు మాదిగ,మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేష్ మాదిగ,మండల సీనియర్ నాయకులు తడ్కపెల్లి భూమయ్య మాదిగ,పసుల వెంకట్ మాదిగ, ర్యాగటి దేవదాసు మాదిగ,న్నేరం నర్సయ్య మాదిగ,కాసుపాక శంకర్ మాదిగ,కాసుపాక రాములు మాదిగ,పసుల బాబు మాదిగ,ర్యాగటి రమేష్ మాదిగ, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు చేసుకున్న వారికి బ్రెడ్ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని, రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 65 మంది పాల్గొన్నారు. అందులో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య యాదవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 27 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారిని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందచేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారు మరి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. పేదవారికి సహాయం చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికిన లయన్స్ క్లబ్ సద్వినియోగం చేసుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తీగల శ్రీధర్,శ్రీనివాస్,అనిల్ పాల్గొన్నారు.

## నిరుపేదకు సహాయం చేసిన 'రేండ్ల' కుటుంబ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామనికి చెందిన కారంగుల. మల్లయ్యకు ఆదివారం గ్రామానికి చెందిన రేండ్ల శారద-కుమార స్వామి పటేల్ 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను-ఉచితంగా అందించారు. ఇటీవల ఈయనకు వెన్నెముక ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం ఉన్న సమస్యలతో నడవడానికి వీలు లేనంతగా కాళ్లు మొద్దుబారిపోయి నడవలేని పరిస్థితి ఏర్పడడం, ఇతరత్ర వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రేండ్ల శారద- కుమారస్వామి లు అతనిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పడాల మొగిలి గౌడ్, కాట శంకర్ గౌడ్, తాటి శంకర్ గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, కరెంగుళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ఐక్య దినోత్సవ స్ఫూర్తితో కేంద్ర సర్కార్ పై పోరాటాలు నిర్వహిస్తాం

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు**

**సూర్య, మంథని**




మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కార్మిక కర్షక ఐక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం అనే అంశంపై జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ సర్కార్ కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందని, రైతు వ్యతిరేక చట్టాల స్థానంలో జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని, అలాగే వ్యవసాయ కూలీలకు కనీస వేతనం నిర్ణయించకుండా కూలీల బతుకులను ఆగం చేస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై జరిగే పోరాటంలో కార్మికులు, రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా నాయకులు వెంకటస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండ్రెడ్డి సుధాకర్ రెడ్డి, రాపల్లి తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబురవి,సతీష్, నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, పోచమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.